మొదటి రోజే వంద శాతం పింఛన్లు పంపిణీ చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో నవంబర్ ఒకటో తారీఖున 100 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయాలని ఉదయం 6 గంటల నుంచి పంపిణీ చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నుంచి టెలి కాన్ఫరెన్స్ ద్వారా డిఆర్‌డిఎ పీడీ, మున్సిపల్ కమిషనర్లు, డిపిఒ, ఎంపిడిఒలు, డిఎల్‌డిఒలు, ఎల్‌డిఎం తదితర అధికారులతో నవంబర్ 1న నిర్వహించబోయే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందుబాటులో లేని వారు, ఆసుపత్రులలో చికిత్స తీసుకుంటున్నారు తప్ప మిగతా 99 శాతం పింఛన్ల పంపిణీ ఒకటో తారీకునే జరగాలన్నారు. లబ్ధిదారులకు ముందస్తు సమాచారాన్ని టామ్ టామ్, ఇతర మాధ్యమాల ద్వారా అందించి వారు ఇంటి వద్దనే ఉండేలా చూడాలన్నారు. పింఛన్ల పంపిణీ జరిగేటప్పుడు ప్రజలందరూ గుమి కూడకుండా చూడాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రులు లేదా ఎమ్మెల్యేలు కార్యక్రమంలో పాల్గొనేటప్పుడు ఏ ఇంటిలో అయితే పింఛను పంపిణీ జరుగుతుందో ఆ ఇంటి వారు మాత్రమే పింఛను పొందేలా చూడాలని చెప్పారు. పింఛన్ల పంపిణీ పై ఎప్పటికప్పుడూ పర్యవేక్షించాలని జిల్లా సంయుక్త కలెక్టర్‌ను, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.

బాణాసంచా..ధరల మోత...

- ఆకాశాన్నంటిన టపాసుల ధరలు
- లైసెన్స్ ఫీజుల పెంపుదలే కారణం
- కన్పించని సందడి
- బెంబేలెత్తుతున్న ప్రజలు
- భద్రత ప్రమాణాలు పాటించని దుకాణదారులు
- అధికారుల చర్యలు శూన్యం

ప్రజాశక్తి-రాయచోటి/రాజంపేట అర్బన్

బాణాసంచా ధరలు ఆకాశానంటుతుండటంతో అన్నమయ్య జిల్లాలో దీపావళి సందడి ఎక్కడా కనిపించడం లేదు. గతంలో వారం, పది రోజుల ముందుగానే దీపావళి వాతావరణం కనిపించేది. వ్యాపారుల క్రాకర్స్ అమ్మకాలతో రాయచోటి పట్టణం, మండలాలు నిండిపోయేది. ఈసారి దీపావళి పండుగ సమీపిస్తున్నా ఎక్కడా సందడి వాతావరణం కన్పించడం లేదు. జిల్లా వ్యాప్తంగా తాత్కాలిక షాపులకు 303 అనుమతులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. పట్టణంలోని గాలివీడు రోడ్డులోని మైదానంలో 39 దుకాణాలు ఏర్పాటు చేశారు. గత సంవత్సరం రాయచోటి జిల్లా కేంద్రం కావడంతో అధిక శాతం లైసెన్సు ఛార్జీలు పెంచారు. నేడు, రేపు ఈ దుకాణాలన్నీ ఆయా చోట్ల నడుపుకోవాల్సి ఉంటుంది. వ్యాపారుల్లో లైసెన్సు ఫీజులను భారీగా పెంచేయడంతో గత ఏడాది రోజుకు రూ.500 స్థలానికి బాడుగ ఉండేది. ఇప్పుడు రోజుకు రూ.వెయ్యి వరకు వసూలు చేస్తున్నారు. భారీ స్థాయిలో పెంచేశారంటూ పలువురు బాణసంచా వ్యాపారులు తీవ్ర ఆవేదనకు వ్యక్తం చేస్తున్నారు. రూ.లక్షలు ఖర్చు చేసి స్టాల్స్ ఏర్పాటు చేసుకుంటున్నాం అంటు న్నారు. గతంలో అత్యంత తక్కువ ధరలకు చైనా నుంచి బాణసంచాలు నాణ్యతని వచ్చేవి. ఈ సారి చైనా బాణసంచా తయారీని ఆ దేశంలో నిషేధించడంతో పూర్తిగా స్వదేశీ బాణసంచా అమ్మకాలే చేస్తున్నారు. బాణసంచా ధరలు ఈ ఏడాది 20 శాతం పెరిగాయి, ఈ మొత్తం భారం ప్రజలపైనే పడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై స్పందించి సరైన ధరలకు బాణాసంచాల అమ్మకాలు చేసే విధంగా చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రాజంపేట : వరుసుగా ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలు

ఫైర్ స్టేషన్‌వారీగా షాపులకు అనుమతులు

జిల్లా వ్యాప్తంగా 303 తాత్కాలిక దుకాణాలను ఏర్పాటు చేశారు. రాయచోటి ఫైర్ స్టేషన్ పరిధిలో 39, లక్కిరెడ్డిపల్లి 18, రాజంపేట 60, రైల్వే కోడూరు 63, మదనపల్లి 45, పీలేరు 41, మొలకలచెరువు 23, వాల్మీకిపురం 14 తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేశారు.

భద్రత ప్రమాణాలు పాటించని దుకాణదారులు

పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక శాఖలు సూచించిన విధంగా కాక రాజంపేటలో ప్రమాణాలకు తిలోదకాలు వదులుతూ విచ్చలవిడిగా టపాసుల దుకాణాలు ఏర్పాటు చేశారు. ప్రతి దుకాణానికి నిర్ణీత దూరం పాటించకపోవడమే కాక దుకాణాలాన్నీ ఒకేచోట మూకుమ్మడిగా ఉండడంతో ఒకచోట ప్రమాదం సంభవించినా చుట్టూ వ్యాపించి ఘోర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. అనుకోని ప్రమాదాలు సంభవిస్తే ఎదుర్కోవడానికి మంటలను అదుపు చేసే గ్యాస్, ఇసుక, నీరు వంటి ఏర్పాట్లు అసలే లేకపోవడంతో అనుకోని ప్రమాదం సంభవిస్తే ఘోర నష్టం వాట్లిల్లే అవకాశం లేకపోలేదు.

అధికారుల చర్యలు శూన్యం

టపాసుల దుకాణాదారులు విచ్చలవిడిగా అధిక ధరలకు విక్రయిస్తున్నా, అధికారులు సూచించిన ప్రమాణాలు పాటించకున్నా పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతో అధికారుల తీరుపై ప్రజలు పలు రకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అధిక ధరలను నియంత్రించి, టపాసుల విక్రయ కేంద్రాలలో భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టి సామాన్యులు సైతం దీపావళిని ఆనందంగా జరుపుకునేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం

వ్యాపారస్తులు ఎవరైనా అధిక రేటుకు అమ్ముతున్నారని ప్రజలు ఫిర్యాదు చేస్తే రెవెన్యూ, పోలీస్, తమ అగ్నిమాపక సిబ్బందితో కలిసి చర్య తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. దీపావళి పండుగ ప్రశాంతంగా నిర్వహిం చుకోవడానికి అన్ని చర్యలు తీసుకున్నాం.

-పి.అనీల్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి, రాయచోటి.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు

- నష్టపోయిన రైతులకు మేలు చేయాలి
- ప్రజాదర్బార్‌లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే వరకూ పోరాటం చేస్తానని, మనకు అన్యాయం జరిగితే న్యాయపరంగా ముందుకు వెళ్దామని, ఎవరు అధైర్య పడకుండా ముందుకు వెళ్లాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం రెండో రోజు పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజా దర్బార్‌కు వచ్చిన ప్రజల, వైసిపి శ్రేణుల సమస్యలను ఓపిగ్గా వింటూ, చిరు నవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ తోడుగా నేనుంటానని వారికి భరోసా ఇచ్చారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అధైర్య పడకుండా ఉండాలని, అందరికీ తోడుగా తానుంటాను, రైతన్నలకు మేలు చేయకపోతే పోరాటం చేస్తామని, అభిప్రాయ భేధాలు ఉంటే నాతో చెప్పాలని పేర్కొన్నారు. ఉల్లి రైతులు జగన్ కలిసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. పది రోజుల క్రితం కురిసిన వర్షాలకి ఉల్లి పంట దెబ్బతినిందని దీనివల్ల తీవ్ర నష్టం జరిగిందని నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేయలేదని రైతులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. జగన్ స్పందిస్తూ రైతులకు న్యాయం జరగకపోతే పోరాటం చేసే దానికి సిద్ధంగా ఉన్నామని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఏదైనా భేదాభిప్రాయాలు ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. అంతర్గత వైశ్యమ్యాల వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. ఎప్పుడైనా మీ సమస్యలు నాకు చెప్పుకోవచ్చని ఎప్పటికీ అందుబాటులో ఉంటానని నాయకులకు స్పష్టత ఇచ్చారు.

సమస్యలు వింటున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

జిల్లా రాజకీయాలపై చర్చ : జిల్లాలోని వైసిపి ముఖ్య నేతలతో మరోమారు రాజకీయ విష యాలపై చర్చించారు. ఈ సందర్భంగా బద్వేలు, జమ్మలమడుగు నియోజవర్గాలలో ఉన్న సమస్యలను మళ్లీ పునరావతం కాకుండా చూసుకోవాలని పార్టీ నేతలకు సూచించారు. కలిసికట్టుగా ఉండకపోతే పార్టీతో పాటు మీకు కూడా నష్టం జరుగుతుందని గట్టిగా ఆ నాయకులను మందలించారు. సమస్య ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి లేకపోతే నాయకుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఇలాంటి సమస్య మళ్లీ రాకుండా చూసుకోవాలన్నారు. నాయకుల మధ్య అభిప్రాయ బేధాలు రాకుండా చూసుకోవాలని జిల్లా నాయకులను ఆదేశించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్.అవినాష్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, నాయకులు మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

పోటీ పరీక్షలు సంతోషకరం : మంత్రి

విజేతకు మెమొంటోను అందజేస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

సహారా వెల్ఫేర్ సొసైటీ నిర్వహించిన పోటీ పరీక్షలలో గెలుపొందిన విజేతలకు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. బుధవారం రాయచోటి పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సహారా వెల్ఫేర్ సొసైటీ విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్, విద్యాభివృద్ధికి సంబంధించిన పోటీ పరీక్షలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పోటీ పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో ఉన్న విద్య నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చునన్నారు. రాబోయే రోజుల్లో సహారా వెల్ఫేర్ సొసైటీ ఇలాంటి పోటీ పరీక్షలు మరిన్ని నిర్వహించి విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరించాలన్నారు. సహారా వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి షేక్ ఆఫ్తాబ్ మాట్లాడుతూ రాయచోటి చుట్టుపక్క ప్రాంత యువత ఉన్నతమైన చదువులు చదివి జీవన ఉపాధి కోసం బయటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని రాయచోటిలో పరిశ్రమను ఏర్పాటు చేస్తే ఉద్యోగ ఉపాధి కలుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రానికి ఒక ఆడిటోరియం ఏర్పాటు చేస్తే సభలు సమావేశాలకు అవకాశం ఉంటుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. పోటీ పరీక్షలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. సహారా వెల్ఫేర్ సొసైటీ వారు మంత్రిని పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి, మౌర్య రెడ్డి, బోనమల్ల ఖాదర్ వలి, సగీర్, ఇనామ్, సహారా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ ముహమ్మద్ అలీ, ఫౌండర్ జీలాన్, ఉపాధ్యక్షులు మొగల్ ఇలియాస్ బేగ్, సభ్యులు ఆరిఫ్, సుభాన్, ఫర్హాన్, నిజాం ఖాన్, నాసర్, ఇమ్రాన్, రాఫాయాత్, మహబూబ్ బాషా, ఉపాధ్యాయులు అస్సదుల్లా పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

రాయచోటి : ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రాయచోటి ప్రాంతంలో సమస్యలు పరిష్కారానికి నోచుకోక ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారని, నేడు ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. రాయచోటి నియోజకవర్గంలో నీటి సమస్య అధికంగా ఉందని పరిష్కారానికి గ్రామాలలో బోర్లు వేసి మోటార్ల ద్వారా ప్రజలకు నీరు సరఫరా చేస్తామని చెప్పారు. రాబోయే రోజులలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ద్వారా నీరు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మౌర్యారెడ్డి పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీలో రికార్డులు పరిశీలిస్తున్న జెసి ఆదర్శ రాజేంద్రన్

ఉచిత సిలిండర్ల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి : జెసి

- జెసి ఆదర్శ రాజేంద్రన్

ప్రజాశక్తి-పీలేరు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమ ప్రారంభోత్సవానికి తగిన ఏర్పాట్లు చేపట్టాలని జెసి ఆదర్శ రాజేంద్రన్ తెలిపారు. బుధవారం జెసి పీలేరు తహశీల్దారు కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పలు రికార్డులను తనిఖీ చేశారు. బదిలీపై కొత్తగా వచ్చి విధుల్లో చేరిన విఆర్‌ఒలతో మాట్లాడుతూ ప్రజలు, రైతులు, విద్యార్థుల నుంచి అందే అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జెసి స్థానిక కడప రోడ్డులోని శ్రీదుర్గా గ్యాస్ ఏజెన్సీని సందర్శించారు. ఏజెన్సీ నిర్వాహకులు అమరేంద్ర నాయక్‌తో మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీ వివరాలను, మొదటి విడత ఉచిత గ్యాస్ సిలిండర్ల లబ్ధిదారుల వివరాలను అడిగారు. ఏజెన్సీ నిర్వాహకులు సమాధానం ఇస్తూ తమ పరిధిలో మొత్తం 21,314 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, వాటిలో 15,810 మంది లబ్ధిదారులు ఉచిత సిలిండర్లు పొందడానికి అర్హులుగా ఉన్నారని వివరించారు. ప్రభుత్వం చేపట్టిన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణి ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి, స్థానిక ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరుపుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో డిఎస్‌ఒ రఘురాం, స్థానిక తహశీల్దారు భీమేశ్వరరావు, సిఎస్ డిటి పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లా సహాయ పౌరసరఫరాల అధికారి అయ్యల క్లైమెంట్ తన రిటైర్డ్ జీవితాన్ని ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రఘురాం పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో జిల్లా సహాయ పౌరసరఫరాల అధికారి అయ్యల క్లైమెంట్ ఉద్యోగ రమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన అయ్యల క్లైమెంట్, పౌరసరఫరాల శాఖలో 35 ఏళ్ల సుదీర్ఘ సేవలు అందించాలని, విధుల పట్ల ఎంతో నిబద్ధతతో పని చేసే వారిని, ఆయన పనితీరు కిందిస్థాయి ఉద్యోగులకు మార్గదర్శకమని పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖలో పనిచేసిన డిప్యూటీ తహశీల్దార్లు, ఇతర సిబ్బంది అయ్యల క్లైమెంట్‌తో ఉన్న అనుభవాలను జ్ఞాపకాలను పంచుకున్నారు. తన విరమణ జీవితాన్ని ఆనందంగా ఆరోగ్యంగా గడపాలని వారు ఆకాంక్షించారు.

చిరుత దాడిలో చనిపోయిన ఆవులకు పరిహారం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

చిరుత దాడిలో చనిపోయిన ఆవులకు నష్టపరిహారాన్ని బాధిత రైతుకు ఎమ్మెల్యే అందజేశారు. చౌడేపల్లె మండలం, కొండామర్రిపల్లికి చెందిన రైతు హుస్సేన్ భూష పాడి ఆవును మేత కోసం నెల క్రితం నిమ్మనపల్లె మండలం, తవలం అడవికి తీసుకెళ్లాడు. ఆ సమయంలో చిరుత పులి ఆవుపై దాడి చేసి చంపేసింది. జరిగిన సంఘటన తవళం బీటు పరిధిలోకి రావడంతో ఎఫ్ ఆర్‌ఓ వేగుగోపాల్ బాబు, డిఆర్‌ఓ మదన్ మోహన్, ఎఫ్‌బిఒ త్యాగరాజు నాయుడు ఎఫ్‌బిఒ దీప కలసి విషయాన్ని ఎమ్మెల్యే షాజహాన్ బాషా దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే బాధితుడు హుస్సేన్ బాషాకు ప్రభుత్వం తరపున రూ.60 వేలును పరిహారంగా ఇప్పించారు. బుధవారం బాధితుడికి చెక్కును అందజేశారు. ఇకమీదట అడవిలోకి అవులు, గొర్రెలు తీసుకెళ్ల వద్దని రైతులకు సూచించారు.

శబరిమల యాత్రకు ఆర్‌టిసి అద్దె బస్సులు

ప్రజాశక్తి-పీలేరు : శబరిమల యాత్రకు ఆర్టీసీ అద్దెపై పంపడానికి సరికొత్త బస్సులు సిద్ధంగా ఉన్నాయని పీలేరు ఆర్టీసీ డిపో మేనేజర్ బండ్ల కుమార్ తెలిపారు. అయ్యప్ప స్వామి దర్శనం కొరకు వెళ్లే భక్తుల కోసం పీలేరు డిపో నుండి అద్దె బస్సులు నడపనున్నట్లు తెలియజేశారు. కర్ణాటక, తమిళనాడు, కేరళలో ఎలాంటి ఆర్‌టిఒ పన్నులు వసూలు చేయబడవని, ప్రతి బస్సులోనూ ఏడుగురు గురుస్వామి, వంటవారు, మణికంఠ స్వాములకు ఉచిత సీటు లేని ప్రయాణానికి అనుమతిస్తామని, భక్తుల కోరిక మేరకు వారికి అనువైన రూట్లలో కావలసినన్ని రోజులు బస్సులు అద్దెకు ఇవ్వబడునన్నారు. అద్దె రోజులు పూర్తయ్యాక కూడా అదనంగా 12 గంటలు ఉచిత సౌకర్యం ఉందని చెప్పారు. తమ ఆర్టీసీ బస్సులకు సుశిక్షితులు, సుదీర్ఘ అనుభవమున్న డ్రైవర్లను, సౌకర్యవంతమైన బస్సులను సరసమైన హత్యపై పంపబడునని తెలిపారు. పల్లె వెలుగు బస్సులో 55 మంది ప్రయాణించవచ్చని, కిలోమీటరుకు రూ.52 వంతున అద్దె చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో 50 మంది వంతున ప్రయాణించవచ్చని, దీనికి కిలోమీటరుకు రూ.62 లెక్కన అద్దె చెల్లించాల్సి ఉంటుందని, సూపర్ లగ్జరీ బస్సులో 36 మంది ప్రయాణించవచ్చని, ఇందుకు కిలోమీటరుకు రూ.57 ఉంటుందని, అల్ట్రా డీలక్స్ బస్సులో 40 మంది ప్రయాణించే సౌకర్యం ఉంటుందని, ఈ బస్సుకు కిలోమీటరుకు రూ.61 అద్దె ఉంటుందని తెలియజేశారు. మరిన్ని వివరాలకు డిపో మేనేజర్: 9959225679, ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్: 9014700628, పీలేరు బస్ స్టేషన్ మేనేజర్: 9441774743 సెల్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి : సిఐ

ప్రజాశక్తి-వాల్మీకిపురం : టపాసులు కాల్చేటప్పుడు పెద్దలు, పిల్లలు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని వాల్మీకిపురం సిఐ ప్రసాద్ బాబు సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పెద్దలు, పిల్లలు ఎవరైనా సరే కాటన్ దుస్తులు ధరించడం మంచిదన్నారు. టపాసులు కాల్చే ముందుగా బకెట్ నిండా నీరు పెట్టుకోవాలన్నారు. ఏదైనా అగ్నిప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే ఫైర్, పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు పెద్దలు వెంట ఉండాలని, పెద్ద శబ్దాలు వచ్చే టపాసులు ఎవరు కాల్చినా పసిబిడ్డలు, పిల్లల చెవుల్లో దూది పెట్టాలన్నారు.

శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి- రాయచోటి

శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల ప్రాంగణ ఎంపికల్లో తమ సత్తా చాటారు. బుధవారం ప్రముఖ బహుళ జాతి సంస్థ క్యు స్పైడర్, బెంగుళూరు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక వేతనానికి ఎంపికయ్యారు. ఈ ఉద్యోగ నియామకాల కార్యక్రమానికి హాజరైన క్యూ స్పైడర్ హెచ్ ఆర్ విభాగపు ప్రతినిధులు సృజన, శ్రీలేఖ మాట్లాడుతూ ఐటీ రంగ నియామకాల విధివిధానాలను, రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, వంటి అంశాలపై సంపూర్ణ అవగాహన కలిగించారు. అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఐటి రంగం ఉద్వాసన రంగాన్ని అధిగమించి తిరిగి నియామకాల జోరు అందుకుంటున్నదని వివరించారు. సంస్థ నిర్వహించిన వివిధ దశల ఎంపిక ప్రక్రియలో సిఎస్‌సి, ఇసిఇ నుంచి 12 మంది, విద్యార్థులు ప్రతిభ కనబరిచి సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని వివరించారు. ఎంపికైన వారికి నాలుగు లక్షల వార్షిక వేతనం అందుతుందని తెలియజేశారు. కళాశాలలో ప్రతి విద్యార్థికీ ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని పోటీ పరీక్షల ప్రతిభ కనపరచడానికి అవసరమగు అర్థమెటిక్, కమ్యూనికేషన్ స్కిల్స్, రీజనింగ్ వంటి అంశాలపై ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి కొత్తపల్లి ఇంతియాజ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి.సుబహాన్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి కె.చంద్రశేఖర్ వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

రోడ్డు విస్తరణకు కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణాభివృద్ధి, ట్రాఫిక్ సమస్యను పరిష్కారించేందుకు రోడ్డు విస్తరణ చేపట్టాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి, స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాష ఓ నిర్ణయానికి వచ్చారు. సాధ్యాసాధ్యాలను బుధవారం వారు పట్టణంలో అధికారులతో కలిసి వివిధ ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి స్థానిక సమస్యలు, విస్తరణ నిమిత్తం చేపట్టాల్సిన చర్యలు, వివిధ అంశాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిగణలోకి తీసుకోవాల్సిన వివిధ అంశాలు తదితరాలలో అధికారులతో చర్చించారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, నాణ్యతలో ఎలాంటి రాజీ పడరాదని వారు సంబంధిత అధికారులను ఆదేశించారు. మదనపల్లి గ్రామీణ ప్రాంతాలైన వైయస్సార్ కాలనీ, బాబు కాలనీలలో నిర్మిస్తున్న సిసి రోడ్ల పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. రోడ్డు నిర్మాణం ఎప్పుడు మొదలుపెట్టారు, ఎప్పటిలోగా పూర్తి చేయాలి, నిధుల కేటాయింపు, పనుల నాణ్యత తదితర అంశాలలో అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. పనులన్నీ వేగవంతంగా నాణ్యతగా పూర్తి చేయాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, తాసిల్దార్ ఖాజాబీ, ఆర్ అండ్ బి ఈఈ, పంచాయతీ రాజ్ డిఈ, ఏఈ, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ప్రజాశక్తి-పీలేరు

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటిలకు గూడరేవుపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థినులు ఇద్దరు ఎంపికయ్యారని హెచ్ఎం వై.నాగరత్నమ్మ తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఇటీవల చిత్తూరులోని మెసానికల్ గ్రౌండ్స్‌లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో సీనియర్స్ విభాగంలో ఎం.పూజిత, జూనియర్స్ విభాగంలో పి.పల్లవి ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటిలకు ఎంపికయ్యారన్నారు. శ్రీకాకుళంలో నవంబర్ 3, 4వ తేదీల్లో జరుగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా తరపున పాల్గొనున్నారని చెప్పారు. తమ విద్యా ర్థులు రాష్ట్ర స్థాయి నుంచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆకాంక్షిస్తూ వారిని అభినందించారు. పూజిత, పల్లవి అథ్లెటిక్స్‌లో రాణించడానికి వ్యాయామ ఉపాధ్యాయులు రాణిని ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఎం.మదన మోహన్‌రెడ్డి, బి.శ్రీనివాసులురెడ్డి, ఎం.శ్రీనివాసువలురెడ్డి, చంద్రకళ, నసీమ్, నాగిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు రాణి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని పట్టణ ఎస్ఐ లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి సూచించారు. హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట రమణ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం అధ్యక్షతన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వాడటం వలన యువతకు కలిగే నష్టాలను వివరించారు. మాదకద్రవ్యాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతిస్తాయన్నారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు, రోగ నిరోధక శక్తి తగ్గటం, మానసిక రుగ్మతలను కలుగజేస్తాయని తెలిపారు. హెల్పింగ్ హ్యాండ్స్ వెంకట రమణ, అబ్దుల్లా, శివాజీ మాట్లాడుతూ విద్యార్థులకు, ప్రజలకు మాదకద్రవ్యాల పట్ల అవగాహన పెంపొందించాలని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కే.వెంకట నరసయ్య, ఫిజికల్ డైరెక్టర్ విజయ భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇవిఎం గోడౌన్‌లకు పటిష్టమైన నిఘా : కలెక్టర్

ఇవిఎం గోడౌన్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాకు సంబంధించి ఇవిఎంలను భద్రపరిచిన గోదాము వద్ద నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా రాయచోటి పట్టణం మార్కెట్ యార్డ్‌లో ఉన్న ఇవిఎంల గోదామును బుధవారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల సమక్షంలో గోదాం లోపల భద్రపరిచిన ఆయా ఇవిఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్‌లను, అక్కడి భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ కె.మధుసూదన్‌రావు, ఆర్‌డిఒ ఎ.శ్రీనివాస్, తహశీల్దార్ పుల్లారెడ్డి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ నరసింహకుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రసవాల సంఖ్యను పెంచేందుకు కృషి

జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ప్రసవాలలో మెరుగైన ఫలితాలను సాధించిన చిన్నమండెం, మొలకలచెరువు, నగిరిమడుగు, దేవలంపల్లి పిహెచ్‌సి వైద్యాధికారులకు కలెక్టర్ వైద్య పరికరాలను అందజేశారు. ఇందులో భాగంగా సెతస్కోపులు, బేబీ వార్మర్స్, ఒక పిహెచ్‌సికి ఇన్వర్టర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు వైద్యాధికారులందరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వైద్య సేవలలో భాగంగా నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఒక్క మాతా శిశు మరణం కూడా సంభవించరాదని సూచించారు. ప్రసవాలకు సంబంధించి ఆయా పిహెచ్‌సిలలో మెరుగైన ఫలితాలు సాధించడంలో కృషిచేసిన వైద్యాధికారులను, స్టాఫ్ నర్సులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఎస్.కొండయ్య, డిపిఎంఒ డాక్టర్ ఎం.రియాజ్ బేగ్, చిన్నమండెం, మొలకల చెరువు, నగిరిమడుగు, దేవలంపల్లి, మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

వాడీవేడిగా ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ సమావేశం

ప్రజాశక్తి-కలకడ

మండల కేంద్రమైన కలకడలో ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ సమావేశం వాడీవేడిగా జరిగింది. మండలంలో స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో తహశీల్దార్ ఫణికుమార్ అధ్యక్షతన ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. గత సమావేశంలో లేవనెత్తిన సమస్యలను ఏ మేరకు పరిష్కరించారో తెలియజేయాలంటూ బాస్ నేత పాలకుంట శ్రీనివాసులు డిమాండ్ చేయడంతో సమావేశం వాడి వేడిగా జరిగింది. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ నేను కొత్తగా వచ్చాను ఇక నుంచి నా దృష్టికి వచ్చే ప్రతి సమస్యకు తన పరిధిలో అయ్యే వాటిని పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ మండలానికి 15వ ఆర్థిక సంఘం క్రింద ఎన్ని నిధులు మంజూరు అయ్యాయి, మండల పరిధిలోని ఏఏ పంచాయతీకి ఎన్ని నిధులు మంజూరు చేశారు, ఎంత ఖర్చు చేశారో వాటి వివరాలు సంబంధిత అధికారులు తెలపాలని కోరారు. మండల కేంద్రంలో పశువైద్యశాలకు వెళ్లు దారి కబ్జాకు గురైందని కావున సర్వే చేసి ఆస్పత్రికి దారి సౌకర్యం కల్పించాలని కోరారు. మండల పరిధిలోని ఎస్‌సి ఎస్‌టి కాలనీలకు ప్రత్యేకంగా శ్మశాన వాటికకు స్థలాలు కేటాయించి రెవెన్యూ రికార్డులో పొందుపరచాలని సంబంధిత అధికారులను కోరారు. కలకడ మండల కేంద్రంలోని పిహెచ్‌సి వచ్చే రోగులను వైద్య సదుపాయాలు ఉన్నా పెద్ద ఆస్పత్రులకు రెఫర్ చేయడం భాదకరమని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కాలనీలకు హరిజనవాడ, ఎరుకల కాలనీ, తాండాల పేర్లను తొలగించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలున్నప్పటికీ అధికారులు అవే పేర్లను కొనసాగించడం సరికాదని అన్నారు. హరిజన, గిరిజన కాలనీలు అనే పదాలు వాడకుండా వారు కొరుకున్న పేర్లు ఆమోదించి గెజిట్‌లో పొందుపరచాలని అధికారులను కోరారు. మండల పరిధిలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు, భవనానికి స్థలం కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ అబ్దుల్ రహీమ్ ,ఎంఇఒ మునీంద్రనాయక్, ఎపిఒ చెన్నకేశవులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, ఎస్‌సి సంఘాల నాయకులు పాలకుంట నరసింహులు, వంగిమల్ల హరినాధ, దామోదర్, జీవి రమణ, పాలకుంట చౌడప్ప, రజిని, ఓబులేసు ,రెడ్డయ్య పాల్గొన్నారు.

సమావేశంలో అధికారులను ప్రశ్నిస్తున్న మానిటరింగ్ సభ్యులు

సిసి రోడ్డును ప్రారంభిస్తున్న రూపానందరెడ్డి, శ్రీధర్

మౌలిక వసతులకు ప్రాధాన్యత : 'ముక్కా'

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రెయినేజీ, తాగునీటి వసతి వంటి మౌలిక వసతులను కల్పిస్తామని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ముక్కారూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌లు తెలిపారు. బుధవారం మండలంలోని చియ్యవరం పంచాయతీ జంగిటివారిపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి వారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టామని తెలిపారు. పలు గ్రామాలలో సిమెంటు రోడ్లు నిర్మాణానికి ఇప్పటికే భూమి పూజ చేశామని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ బాల నరసింహులు, కూటమి నాయకులు కట్టా గుండయ్య నాయుడు, తాతంశెట్టి నాగేంద్ర, పగడాల చంద్రశేఖర్, వెంకటేష్ జోగినేని మణి, కొండేటి చలపతి, తుమ్మిశెట్టి మణి, సర్పంచ్ సంయుక్త, కొవ్వూరు నారాయణ, ముద్దపోలు సభ, బివి రమణ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు దుర్మరణం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విద్యుదాఘాతంలో యువరైతు దుర్మరణం పాలైన సంఘటన బుధవారం కురబలకోట మండలంలో జరిగింది. మృతిని కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. కురబలకోట మండలం, కనసానివారి పల్లెకు చెందిన రెడ్డప్పరెడ్డి(45) స్థానికంగా ట్రాక్టర్ పెట్టుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడని తెలిపారు. సమీప గ్రామం కమతం వారిపల్లెకు చెందిన ఆదినారాయణ అనే రైతు పొలాన్ని దుక్కి దున్నేందుకు ట్రాక్టర్‌తో పొలం దున్నుతుండగా ఓ చెట్టు నుంచి విద్యుత్ తీగలు వేలాడుతుండటంతో సరి చేయడానికి ప్రయత్నం చేశాడని తెలిపారు. ఆ సమయంలో వైర్లను పైకి వేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ సరఫరా కావడంతో విద్యుదాఘాతానికి గురై కింద పడిపోయాడని అన్నారు. గమనించిన స్థానికులు వెంటనే బాధితుడిని మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షిం చిన వైద్యులు అతను అప్పటికే మృతి చెందినట్లు తెలిపారని అన్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ పెద్ద చనిపోవడంతో భార్య కుమారులు బంధువులు ఆసుపత్రి వద్ద కన్నీరు మున్నీరుగా విలపించారు. ముదివేడు పోలీసు లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపు చలో విశాఖపట్నం

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

రైల్వేకోడూరు పట్టణంలోని ఎస్‌వి జూనియర్ కళాశాల ఆవరణంలోఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో చలో విశాఖపట్నం సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని 1 న చలో విశాఖపట్నం కార్యక్రమాన్ని విద్యార్థులు, నిరుద్యోగులు వేలాది మంది పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను అంగడిలో సరుకులగా ప్రయివేట్ సంస్థలకు అమ్మకాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. విశాఖ జిల్లాలో స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలో నిర్వహించి సొంత గనుల కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరణను ఉపసంహరించుకోవాలని అన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ కోడూరు పట్టణ నాయకులు జగన్, పవన్ కుమార్, మహేష్, నిరాజ్, హరినాథ్, అభినయ్ కుమార్, భరత్,వంశీ, నవదీప్, దామోదర్, నిఖిల్ పాల్గొన్నారు.

పక్కా గృహాలు వేగవంతంగా పూర్తి చేయాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-కలికిరి

గత ప్రభుత్వంలో మంజూరైన పక్కా గృహాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చూడాలని ఎంపిడిఒ భానుమూర్తిరావు హౌసింగ్ అధికారులకు ఆదేశించారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ సమావేశం మందిరంలో హౌసింగ్ ఎఇ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పక్కాగృహాలు మంజూరైన లబ్ధి దారులు ఇంటి నిర్మాణాలు చేపట్టే విధంగా కృషి చేయాలని తెలిపారు. గృహ నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో పరిశీలించాలని తెలిపారు. పునాది వేసుకున్న లబ్ధిదారులను ఇంటి నిర్మాణాలు చేపట్టేలా ప్రొత్సహించాలని చెప్పారు.లబ్ధిదారులకు పెండింగ్ బిల్లలను చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కాలనీలలో మౌలిక వసతులు కొరత లేకుండా చూడాలని సూచించారు. కాలనీలలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. పునాది దశ నుంచి నిర్మాణం పూర్తి అయిన వారికి మంజూరు చేయవలసిన 90 రోజుల పని దినాలు, ఉపాధి హామీ పథకం ద్వారా డబ్బులు మంజూరు చేయడం, ఐకెపి సంఘ మిత్రాల ద్వారా అర్హత కలిగిన గృహ లబ్ధిదారులకు మంజూరైన ఇండ్లను సకాలంలో పూర్తి చేసుకొనుటకు గాను స్వయం సహాయక సంఘాలచే లోన్‌లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకటో తేదీన సామాజిక పింఛన్ల పంపిణీ, ఎన్‌పిసిఐ అప్‌డేట్ గురించి వెల్ఫేర్ సహాయకులకు సూచనలు అందించారు.

త్రోబాల్ టోర్నమెంట్ ప్రతులను ఆవిష్కరిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

జిల్లా స్థాయి త్రోబాల్ టోర్నమెంట్‌కు మంత్రికి ఆహ్వానం

ప్రజాశక్తి-చిన్నమండెం

జిల్లాస్థాయిలో నిర్వహించే త్రోబాల్ టోర్నమెంటుకు హాజరు కావాలని కోరుతూ బుధవారం మండల పరిధిలోని బోరెడ్డిగారిపల్లెలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరిరెడ్డి కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 2,వ తేదీ నుంచి 4వ తేదీ వరకు నిర్వహించబోయే పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెమోరియల్ కప్పు 18వ జిల్లా స్థాయి త్రో బాల్ టోర్నమెంట్ నిర్వహిం చడం జరుగు తుందని. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి రావాలని మంత్రిని కోరినట్లు తెలిపారు.

మహారాజశ్రీ రాజంపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.A.NO : 60/2022 in
E.A. NO : 80/2021 in
E.P. NO.42/2018 in
O.S. NO :111/2023

బంట్రోతు భాగ్యమ్మ W/o పాలకొండయ్య, పెనగలూరు గ్రామం పోస్టు మరియు మండలం, అన్నమయ్య జిల్లా.
...పిటీషనర్/క్లయివెంట్

V/S

3.బంట్రోతు కొండయ్య, తండ్రి, యల్లయ్య, మరణించడం వలన వారి వారసులు
R11. బంట్రోతు పవన్ కళ్యాణ్, తండ్రి కొండయ్య
R12. బంట్రోతు పావని తండ్రి కొండయ్య
(ఇరువురు పెనగలూరు గ్రామం పోస్టు మరియు మండలం, అన్నమయ్య జిల్లా నివాసితులు)
...రెస్పాండెంట్/ డి.హెచ్.ఆర్స్/జె.డిఆర్

పిటిషనర్, రెస్పాండెంట్ నెంబర్ 11 మరియు 12 అయినా మీ పై మరియు ఇతరులను పై పిటిషన్ లో మిమ్ములను ప్రతివాదులుగా చేర్చమని కోరి గౌరవ రాజశ్రీ వారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు విషయమై మీకు ఆక్షేపణలు ఉన్నయెడల మీరు గాని, మీ వకీలు ద్వారా గాని 14.11.2024 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై రాజశ్రీ వారి కోర్టులో హాజరై మనవి చేసుకోవలెను. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడునని ఖండితముగా తెలపడమైనది.

//By Order of Honble Court//
P.VALLABHA RAO
Advocate for Petitioner/Claimant
Rajampet

పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి : ఎస్‌ఎఫ్‌ఐ

తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ప్రజాశక్తి-పుల్లంపేట

డిగ్రీ, ఇంజినీరింగ్, బి-ఫార్మసీ వంటి ఉన్నత విద్యలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్ మెంట్ దాదాపుగా రూ.3480 కోట్లు విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి నరసింహ డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తహశీల్దార్ అరవింద్‌కిషోర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగళం పాదయాత్రలో అధికారంలోకి వస్తే నెల రోజుల్లో రీఎంబర్స్‌మెంట్ విడుదల చేస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వాటి గురించి మాట్లాడడం లేదన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత ప్రభుత్వం రద్దు చేసిన మధ్యాహ్న భోజనం పథకం పునః ప్రారంభించి ఇచ్చిన హామీ కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. క్యాబినెట్ సమావేశంలో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించాలని, హాస్టల్ విద్యార్థులకు నిత్యావసరాల ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, జీవో నెంబర్ 77ను రద్దుచేసి పీజీ చదివే ప్రతి విద్యార్థికి ఫీజు రీఎంబర్స్ వర్తింపజేసేలా చూడాలని అన్నారు. అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం వచ్చే విధంగా క్యాబినెట్ లో చర్చించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమస్యలు పరిష్కారం కానీ పక్షంలో 6న చేపట్టబోయే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియాదేవికి వినతి పత్రం సమర్పించగా సమస్య తన పరిధిలోనిది కాదని తిరస్కరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సూర్య వర్ధన్, వినోద్, చరణ్, పవన్, చిన్నబాబు, బాలగంగాధర్, సన్నీ, శివ, సహదేవరెడ్డి, శివకుమార్, రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం : జెడి

ప్రజాశక్తి-వీరబల్లి

ప్రకృతి వ్యవసాయం లాభదాయకమని జిల్లా వ్యవసాయాధికారి చంద్రనాయక్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మట్టి పంచాయతీ పరిధిలో గ్రామ వ్యవసాయ కార్యాలయంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయశాఖ జెడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వివిధ పంటల్లో యాజమాన్య చర్యలు గురించి అవగాహన కల్పించారు.ప్రకృతి వ్యవసాయానికి, వాటి ఉత్పత్తులకు మార్కెట్లో మంచి గిరాకీ ఉందని, ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు, పండ్లు, ఆకు కూరలు మన ఆరోగ్యానికి ఎంతో మంచివని అన్నారు. ఖరీఫ్, రబీ సీజన్లో బ్యాంకుల్లో క్రాఫ్ట్ లోన్ తీసుకున్న రైతులు ఆయా పంటలకు క్రాఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం తప్పనిసరిగా చెల్లించాలని సూచించారు. ఈసారి ప్రభుత్వం కొత్తగా వ్యవసాయ పంటలకు 2శాతం, ఉద్యాన పంటలకు 5శాతం ప్రీమియం చెల్లిస్తోందని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారి మాట్లా డుతూ అధిక ఎరువులు, అధిక పురుగు మందులు, వాడడం వలన జరిగే నష్టాలు గురించి వివరించారు. కార్యక్ర మంలో ఎఒ రమేష్‌రాజు, టెక్నికల్ రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పంట మార్పిడి ద్వారా చీడపీడల నివారణ

రైల్వేకోడూరు: పంట మార్పిడి విధానం ద్వారా చీడపీడలను నివారించవచ్చునని మండల వ్యవసాయ శాఖ అధికారి జి సుధాకర్ అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కె.బుడుగుంటపల్లి, ఊర్లగట్టుపోడు గ్రామాలలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పర్యటించారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ రైతులు చీడ పీడలను తగ్గించడానికి తప్పనిసరిగా పంట మార్పిడి చేయాలనీ, ప్రతీ పంటలో సూక్ష్మ పోషకాలు తప్పనిసరిగా అందిస్తే రైతులు మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఉద్యాన శాఖధికారి మాట్లాడుతూ రబీ సీజన్ నుంచి పంటల బీమాను రైతులు ప్రభుత్వం నిర్ణయించిన ప్రీమియం చెల్లించి బీమా సదుపాయం పొందాలని కోరారు. అన్నమయ్య జిల్లాలో వరి, వేరుశనగ, టమోటా, మామిడి పంటలకి రబీ 2024-25 సీజన్‌లో బీమా వర్తిస్తుందని తెలిపారు. రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని, తద్వారా అన్ని పథకాలు వర్తిస్తాయని తెలిపారు. రైతులు పామోయిల్ సాగు చేస్తే,ఉచిత మొక్కలతో పాటు 4 సంవత్సరాలు ఎరువుల కొరకు రైతు బ్యాంకు అకౌంట్ కి డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో విహెచ్‌ఎ హరిత దినేష్, పశు సంవర్ధక శాఖ సిబ్బంది మార్కెటింగ్ సిబ్బంది, ఎపి సిఎన్‌ఎఫ్ సిబ్బంది గ్రామ రైతులు, ఉద్యాన పరిశోధన స్థానము ఆర్‌ఎడబ్ల్యూ ఇపి, విద్యార్థులు పాల్గొన్నారు.

వీరబల్లి : పొలంబడి కార్యక్రమంలో జెడి చంద్రనాయక్

తాత్కాలిక బాణాసంచా కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండల కేంద్రంలో మండల టిడిపి యువనాయకుడు యనమల మదనమోహన్ తాత్కాలిక బాణసంచా కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాణసంచా దుకాణదారులకు తగు సూచనలు సలహాలు అందించారు. ప్రతి దుకాణదారుడు అగ్నిమాపక శాఖ వారి సూచనలు, సలహాలు పాటించి ఎలాంటి అవాం ఛనీయ ఘటనలు జరగకుండా వినియోగదారులకు నాణ్యమైన పటాకులు సరసమైన ధరలకు అందించాలని కోరారు. కార్యక్రమంలోదుకాణాల యజమానులు, మండల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మల్లయ్యకొండ హుండీ ఆదాయం రూ.5.94 లక్షలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

తంబళ్లపల్లికి సమీపంలోని మల్లయ్య కొండపై వెలసిన శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆల యంలో బుధవారం భక్తులు సమర్పించిన హుండీ కానుకలను లెక్కించారు. జులై 11 నుంచి అక్టోబర్ 30 వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుక రూ.5,94,257లు ఆదాయం వచ్చినట్లు ఇఒ మునిరాజు, టిఐ శివకుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది కొండకిట్ట, చింతపర్తి ఆలయ శ్రీవారి సేవకుల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిపారు.

సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలో రెవెన్యూ సమస్యలను గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు డిటి రవీంద్రనాయక్ తెలిపారు. మండలంలోని కన్యమడుగులో బుధవారం ఉప సర్పంచ్ శివమ్మ అధ్యక్షతన గ్రామసభజరిగింది. రైతులు సుమారు 107 సమస్యలకు సంబంధించి అధికారులకు అర్జీలు అందించినట్లు తెలిపారు. ఆర్జీలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని పేర్కొ న్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ నరేంద్ర, విఆర్‌ఒ వేణుగోపాల్ రెడ్డి, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని కొత్తపేట జడ్‌పిహైస్కూల్‌లో బుధవారం ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఇఒ చక్రధర్ పాల్గొని మాట్లాడారు. దీపావళి అంటే దీపాల వరుసని దీపం జ్ఞానానికి ప్రతీక అనే చీకటి అజ్ఞానానికి ప్రతి కానీ దీపావళి చీకటిని తొలగించి వెలుగును ప్రసాదించే పండుగ అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను దూరంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించి పండుగను జరుపుకోవాలని సూచించారు. ఆహ్లాదంగా పండుగ జరుపుకోవాలన్నారు. కార్యక్ర మంలో ఎన్‌జిసి కో-ఆర్డినేటర్ రాజయ్య, ఉపాధ్యా యులు ఇంద్రావతి, వెంకటరత్నం, సురేంద్ర, వెంకట రామిరెడ్డి ప్రసాద్, కిషోర్, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, సిఆర్‌పిలు ఆనంద్ ధర్మేంద్ర గౌడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

పేరు మార్పు

అన్నమయ్య జిల్లా, రాజంపేట, కూచివారిపల్లి పంచాయతి ధనాసి పల్లి, డి.నెం.5/34లో నివాస ముండు ఆళ్ళ నైనిక, భర్త ఆళ్ళ నరసింహులు అను నేను ఇదివరలో కనపత్తి నైనిక అని పిలువబడేదానిని. అయితే నా వివాహానంతరం నేను నా పేరును ఆళ్ళ నైనిక (Alla Nainika) గా మార్చుకున్నాను. కావున ఇకపై నేను ఆళ్ళ నైనిక (Alla Nainika) గా పిలువబడును.

V.DHARMA KUMAR
Cell: 9885196626

టపాసులు కాల్చే వారు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-వీరబల్లి

దీపావళి పండగ సందర్భంగా టపాసులు కాల్చే వారు తగు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలకు దూరంగా ఉండవ చ్చని ఎస్‌ఐ మోహన్ నాయక్ తెలపారు. టపాసులు కాల్చే సమయంలో కాటన్ దుస్తులను ధరించాలన్నారు. కళ్ళకు అద్దాలు పెట్టుకోవాలని తెలిపారు. టపాసులు దుకాణాలు వద్ద 200 లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి డ్రమ్ములు ఉంచుకోవాలన్నారు. ఫైర్ డ్రై కెమికల్ పౌడర్ కూడా అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. టపాసుల దుకాణాల పరిసర ప్రాంతాల దగ్గర వ్యర్థ పదార్థాలు ఉండ కూడదని అన్నారు. దుకాణాలు వద్ద పొగ తాగడం, బాణా సంచి కాల్చడం చేయ రాదని తెలిపారు. పోలీస్ శాఖ సిబ్బంది నిఘా ఉంటుందని తెలిపారు. నిబంధనలకు లోబడి వ్యాపారం చేసుకో వాలన్నారు.

ప్రతి గుడిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోండి

ప్రజాశక్తి-గుర్రంకొండ

ప్రతి ఒక్క గుడిలో సిసి కెమెరాలు అమర్చుకోవాలని జిల్లా దేవదాయశాఖ డైరెక్టర్ విశ్వనాథ్ పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్య కాలంలో దేవాలయాల్లో దొంగతనాలు విపరీతంగా జరుగుతున్నాయని అన్నారు. దొంగలను పట్టుకొనడానికి, భయపెట్టడానికి సిసి కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అందు వలన ప్రతి ఒక్క గుడి యాజమాన్య కమిటీలో ప్రతి ఒక్క గుడిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మండ లంలోని వీరాంజనేయ స్వామి దేవాలయం, కోటలోని విఘ్న విఘ్నేశ్వర ఆంజనేయ ఆలయంతో పాటు పలు గుడులను సంద ర్శించారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారి బాలసుబ్రమణ్యం రెడ్డి ఎండోమెంట్ అధికారులు, రీడో సమస్య ప్రధాన కార్యదర్శి ఐలయ్యేశ్వరయ్య, ఆంజనేయస్వామి, మాలాధారణ గురువు శ్రీనివాసులుస్వామితో పాటు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని పెద్దివీడు గ్రామపంచాయతీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెడ్డివారిపల్లిలో బుధవారం మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీ నేత్రాలయ ఐ క్లినిక్ సౌజన్యంతో నిర్వహించిన డాక్టర్ రెడ్డి రేష్మిత, సాంబశివ నారాయణ నిర్వహించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 350 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి పరీ క్షలు నిర్వహించారు విద్యార్థులకు అవసరమగు మందులు, అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయులు ఆర్.మధుసూదన్ రాజు, కె.సరితమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శివారెడ్డి కుటుంబ సభ్యులకు మంత్రి పరామర్శ

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని చిట్లూరు పంచాయతీ పాలనగారి పల్లెకు చెందిన ఊటుకూరు శివారెడ్డి అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. బుధవారంమంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాలనగారిపల్లి ్ఎ విచ్చేసి శివారెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసానిచ్చారు. మంత్రి వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

యుటిఎఫ్ మండల అధ్యక్షుడిగా సాంబశివరావు

ప్రజాశక్తి-పుల్లంపేట

యుటిఎఫ్ మండల కార్యవర్గ సమావేశం బుధవారం రాజంపేట జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల లో స్వర్ణోత్సవ మహా సభ మండల నూతన కమిటీ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. పుల్లంపేట యుటిఎఫ్ మండల నూతన అధ్యక్షులుగా సాంబశివరావు, ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ, కోశాధికారిగా శంకరయ్యను ఎనున్నకున్నారు. అనంతరం జరిగిన కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఉపాధ్యా యు లకి రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని, నెలవారి పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ విద్యా శాఖలో అనేక యాప్స్ వల్ల ఒత్తిడికి ఉపాధ్యాయులు గురవుతున్నారని ఈ యాప్ వల్ల భారాన్ని తగ్గించి బోధనకే పరిమితం చేయాలని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి రమణ మూర్తి మాట్లాడుతూ సిపిఎస్, యుపిఎస్ కాకుండా జిపిఎఫ్ మాత్రమే ఆమోదయోగ్యమని పేర్కొన్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్‌కు ఇకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి-రామాపురం

ఉచిత గ్యాస్ కనెక్షన్ కోసం ఇకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని శ్రీ ప్రభాకర్ ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ సివి.సుబ్బారెడ్డి తెలిపారు. మండలంలోని గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దీపం పథకం, ఉజ్వల పథకం గ్యాస్ కనెక్షన్ తీసుకున్న తెల్ల రేషన్‌కార్డు, డిపాజిట్ కనెక్షన్ ఉన్నవారికి వర్తిస్తుందని తెలిపారు. వీరందరూ ఇకెవైసి చేయించుకోవాలని తెలిపారు. శ్రీప్రభాకర్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ కింద ఇప్పటి వరకు 14006 మంది ఇకెవైసి చేయించుకున్నారని 80శాతం పూర్తయిందని, మిగిలిన 20 శాతం మంది త్వరితగతిన ఇకెవైసి చేయించు కోవాలని తెలిపారు. తమ ఏజెన్సీకింద రామాపురం, వీరబల్లి మండలాల వినియోగదారులు ఉన్నారని చాలావరకు వ్యవసాయ కుటుంబాల వినియోగదారులుగా ఉన్నారని తెలిపారు. దీపావళి పండుగ రోజు నుంచి మార్చి31 వరకు ఒక సిలిండర్ వస్తుందని చెప్పారు వినియోగదారులు తమ సెల్ ఫోన్ లోనే బుక్ చేసుకుంటే డిఎసి నెంబర్ వస్తుందని, డెలివరీ మీ ఏరియాకు వచ్చే ఆటో డ్రైవర్‌కు డిఎసి నెంబర్ ఇచ్చి సహకరించాలని కోరారు.

పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పారిశుధ్య కార్మికులు దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని టిడిపి సీనియర్ నాయకుడు, జేసిబి మధుసూధన్ రెడ్డి తెలిపారు. మదనపల్లె 32 వ వార్డులో మున్సిపల్ కార్మికులకు బుధవారం ఆయన నిత్యావసర సరు కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు లేకపోతే ప్రజల ఆరోగ్యం కుంటు పడుతుందన్నారు. పారిశుధ్య కార్మికులు చేపడుతున్న స్వచ్ఛత కార్యక్రమాలతోనే అందరి ఆరోగ్యానికి మేలు జరుగుతోందన్నారు. కోవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వారు అందించిన నిస్వార్థ సేవలు చిరస్మరణీయమన్నారు. దీపావళ పండుగ సందర్భంగా కార్మికులకు తన వంతుగా నిత్యావసర వస్తువులు అందించడం ఆనందంగా ఉందన్నారు.

ప్రజల రక్షణే పోలీసుల కర్తవ్యం : డిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రజల రక్షణే పోలీసుల ప్రథమ కర్తవ్యమని మదనపల్లె డిఎస్‌పి కొండయ్యానాయుడు నాయుడు పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ ముగింపు దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మదనపల్లె పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాల నుండి పట్టణంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం లోపల ప్రజల మాన, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న ఏకైక శాఖ పోలీసు శాఖ అని అన్నారు. ప్రజల సేవలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరులను స్మరించు కోవడానికి ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏడాది నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. వారి సేవలను స్మరించుకుంటూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

క్రైం కార్నర్

నిందితుడి అరెస్టును చూపుతున్న పోలీసులు

750 గ్రాముల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-పుల్లంపేట

ఓబులవారిపల్లి మండల పరిధిలోని ఎల్లాయిపల్లి దళితవాడకు చెందిన మద్దెల నరసయ్య అనే వ్యక్తి నుంచి రూ.15 వేలు విలువ చేసే 750 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మహేష్‌నాయుడు తెలిపారు. ఎస్‌పి, డిఎస్‌పి, సిఐ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతూ తెల్లటి పంచితో నిలబడి ఉన్న మద్దెల నరసయ్య అనే వ్యక్తి పోలీసులు, రెవెన్యూ సిబ్బందిని చూసి పారి పోతుండగా సిబ్బందితో వెంబడించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని సంచిలో గంజాయి ప్యాకెట్లను పంచాయతీ దారుల సమక్షంలో స్వాధీనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు తన మిరప చెట్ల పంటలో గంజాయి వేసి దానిని తోట పక్కన దాచిపెట్టిన గంజాయి కొమ్మలను, గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. సమావేశంలో ఎంపిడిఒ మల్ రెడ్డి పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా :డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ కు తీవ్రంగా గాయపడినట్లు తంబళ్లపల్లె ఎస్ఐ లోకేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పంచాలమర్రికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఎం. మల్లికార్జున గ్రామ సమీపంలోని పొలం దున్నడానికి ట్రాక్టర్ తీసుకుని వెళ్ళాడని తెలిపారు. గ్రామ మలుపు వద్ద ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడిందన్నారు. ప్రమాదంలో డ్రైవర్‌కు కాళ్లు చేతులు విరిగి తీవ్రంగా గాయపడటంతో ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.